# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 29-03-2016**

మహిళల సంక్షేమానికి పాటుపడడంతో పాటు వారికి సముచిత గౌరవం దక్కే విధంగా మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు కల్పించినందుకు టిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సంబంధించి శాసనసభలో బిల్లు పాసయిన అనంతరం టీ విరామ సమయంలో డిప్యుటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, విప్ గొంగిడి సునీత, కొండా సురేఖ, బొడిగె శోభ, కోవా లక్ష్మి, అజ్మీరా రేఖానాయక్ తదితరులు ముఖ్యమంత్రిని కలిసారు. శాసనసభ్యులు, మండలి సభ్యుల వేతనాలను సవరించినందుకు మహిళా ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని బీసీలు, అగ్రకుల బీదలకూ వర్తింప చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నిర్ణయాలు తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో పెంచే విధంగా వున్నాయని వారీ సందర్భంగా అన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**